

# "బిర్యానీ కిస్ వెర్సస్ వెజిటేరియన్ కిస్"

రామవరపు జగన్మోహనరావ్

షమీమ్‌అరా, గోగినేని గోవర్ధనరావూ ఇరుగు పొరుగున వుంటున్నారు. ఆ రెండు కుటుంబాల మధ్య మాటా - మంతీ, ఇచ్చి - పుచ్చుకునే వాయినాలూలాంఛనప్రాయంగానే సాగుతుంటాయి. 'ఈద్' పండుగొస్తే ఆ ముస్లిం పొరుగు, ఈ హిందూ కుటుంబానికి సేమియా, స్వీట్లూ ఇస్తూనేవుంటారు. సంక్రాంతిలాంటి పెద్దపండుగలొస్తే ఈ ఇరుగూ ఆ ముస్లిం కుటుంబానికి పిండివంటకాల్నిచ్చే ఆనవాయితీ కూడా వుంది.

షమీమ్ తండ్రి మెడికల్ ప్రాక్టీషనర్; పక్కా-జాతీయవాది. స్వాతంత్ర్యోద్యమ సందర్భంగా చాలాసారు శ్రీ కృష్ణ జన్మస్థానాన్ని పావనం చేసేట్ట! ఆ రెండు కుటుంబాల మధ్య జరిగే సాంఘిక ఎరామర్శలకు మతమనేది జోక్యం చేసుకోదు. అలాగన్చెప్పి ఆ రెండు కుటుంబాల మధ్య పెళ్ళితంతు జరగడమనేది అంత సాధ్యమైన సంగతి కాదు!

కాని విధిలీలలు అనుకోని వింతదార్లు తొక్కుతుంటాయి. మానవుల ప్రమేయం లేకుండానే!

రెండు ప్రేమమయాత్మలూ పరస్పర హృదయాల్లో చోటుచేసుకున్నాయి. శాఖాహారహృదయం అనుకోకుండానే బిర్యానీ హృదయాన్ని హత్తుకుంది! అయితే పెద్దాల కలయికదగ్గిర కొచ్చేసరికి బాదంఖీర్‌లో స్వాలాగ —— నవ యువ దంపతుల్ని నిషూవేసే అత్తగార్లా —— మత మడ్డొచ్చింది...

సలీమ్ - నూర్జహాన్లలాగ, షమీమ్ - గోవర్ధన్ల ప్రేమ 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' ప్రేమ! ఆ ప్రథమ వీక్షణ ప్రేమకి నాందీ ప్రస్తావన ఎలా జరిగిందంటారా మాష్టారూ ——

* * *


ఆరోజు- ప్రేమహృదయం సహస్రాపీక వాంఛితాలికి ప్రతీకలాంటి, - ప్రణయజీవుల ఈస్ట్‌మన్ కలర్ కలలకి ప్రతిబింబంలాంటి దీపావళి రాత్రి! ఇంటి కప్పులు ఇంద్రచాపాల్లా వెలిగిపోతున్నాయి. కాటుకాకాశం రాకెట్లతోటి, తారాజువ్వలతో, సిసింద్రీలతో తెగ మిడిసి మెరిసిపోతోంది. పిల్లలచేతుల్లో రంగుల మతాబాలు మెరుపులీనుతున్నాయి! స్నేహితులూ- బంధువులు మిఠాయిల్ని ఇచ్చిపుచ్చుకుంటున్నారు. గోవర్ధన్ తల్లి పిండివంటల పేకెట్‌ని పక్కింటి ముస్లింవాళ్ళ కిమ్మని చెప్పింది. తల్లి చెప్పినట్లు గోవర్ధన్ దాన్ని పుచ్చుకొని వాళ్ళింటి గుమ్మం దగ్గిరకిచేరి తచ్చాడేడు. ఆ దీపావళికానుకని పుచ్చుకోడానికి షమీమ్ తప్పించి ఇంకెవరూ ఇంట్లోలేరు. చేరవేసిన తలుపులు మెల్లిగా తట్టాడు గోవర్ధన్. వెంటనే షమీమ్ బురఖాఖ్బుర మీదుగా లాక్కుని - ఆ దివాళీ కానుకను కృతజ్ఞతాపూర్వకమైన కళ్ళతో అందుకుంది.

గోవర్ధన్ తిరిగి ఇంటికి వెళ్ళేందుకు అడుగులో అడుగువేసుకుంటూ వెళ్ళబోతూంటే ఓ కిన్నెర కంఠం అతని కర్ణపుటాల్లో ఈ శబ్దతరంగాన్ని ప్రసరింపజేసింది: 'ఏం ఓ కప్పు టీ తాగేదాకా- పోనీ, ఓ గ్లాసుడు మంచినీళ్ళు తాగేదాకా కూర్చుంటే మీ బంగారమేం అరిగిపోతుందా?... నిక్షేపంగా ఓ ఘడియ కూర్చోండి. ఖాయ్‌సాహెబ్!' షమీమ్ తన డ్రాయింగ్ రూంలోకి దారితీస్తే ఆమె వెనకే

# చెర

ఉర్దూ : మఖ్దూం మొహియుద్దీన్
తెలుగు : గజ్జల మల్లారెడ్డి

కాలపరిమితిలేని
కారాగృహమ్ములో
దమనకాండను గూర్చి
తర్కించగా నేల ?
నిశ్శబ్ద ఏకాంత
నిశలలో చెరసాల
ప్రాకారముల కవల
బహదూరమున నగరి
గుండె లోతులనుంచి
ఘూర్ణిల్లి వినదించు
ఘంటారవాలతో
కంపించు నామేధ
భావనాగార దీ
పావళులు మేల్కాంచు
పురవీధులన్నింట
మురికి పేటలనిండి
వ్యస్త సంత్రస్త జన
వాహినుల కదలికలు
ఫాలభాగాలపై
బడలికల చిహ్నాలు
కనులలో భావి శం
కాభయాందోళనలు
గూడుకట్టిన పరాం
కోటి మానవకోటి
అధికార పీడితులు
అన్యాయ వంచితులు
రాజకీయ ద్యూత
రంగాన పాచికలు
చెప్పలేమీ అగ్ని
శిఖరులెట ప్రేలునో !
ఏండ్లతరబడి వివశ
మైయున్న యవ్వనము
నిగళాలలో కలత
నిదురలో మునిగింది
కదిలితే చాలు శృం
ఖలలు ఘళ్ళని మ్రోగు
కలలలోనే బ్రతుకు
కలకలము వినిపించు
బందిఖానాకు నా
బ్రతు కర్పితమ్మయ్యె
కాని యీ దేశమను
కటకటాలకు ముక్తి
సాధించ లేదన్న
బాధయే మిగిలింది




మూలం : "ఖైద్"

హేమ్లెట్ అవస్థలో పడ్డాడు.

ఓ క్షణమాగి షమీమ్ తన దివ్య కేశరాజపు కుసేగాని ఆఘ్రాణించేటట్టు తన తలని గోవర్ధన్ మోకాళ్ళ కానించి - అతని దివ్యపాదాల ముందు కూచుంది. గోవర్ధన్ ఆమె చేతుల్ని పట్టుకుని లేవ *దీసి తన పక్కన కూచోపెడదామనుకుంటున్నాడు.* గానీ ఆ సిట్యుయేషన్‌కి ఆమె గురువై కూచొంది. తన పక్కన కూచోడాని కెందుకు సంశయిస్తోంది! విర్లజ్యానికి సంకేతమా ?! రతి సమరంలో క్లైమాక్స్ నెక్కడానికి తప్పించుకునేందుకు సాత్యమా ?!

ఈ మాయంతా పటుమాయమైంది - షమీమ్ వ బ్లౌజులోంచి సిల్కురుమాల్ని తీసి బూట్‌పాలిష్ వాలాలాగ అతని పాయింటెడ్ షూస్‌ని క్లీన్‌చెయ్య సాగింది. తన అందాలరాశి మనసు ఆరాధనకి గోవర్ధన్ ఉబ్బితబ్బిబ్బయ్యేడు.

"మొన్న దీపావళి రాత్రి వెళ్ళిందగ్గర్నుంచి గిల్టీ కాన్షస్ ఫీలౌతున్నాను." - అన్న షమీమ్ ఏపిల్ చెక్కిళ్ళమీద రోజా సిగ్గుదొంతర్లు దొర్లిపోయేయి - "నేను మీ పాంట్‌నీ - షర్టునీ - షూస్‌నీ ఖరాబ్ చేసేసేను. నేనా లోటెలా తీర్చగలను ? మీబూట్స్ పాలిష్ చేస్తేగాని మానసికంగా నాకు 'రిలీఫ్' దొర కదు. అంతేకాదు, మీ దివ్యపాదాలముందు కూచో మనడాని కిదొక్కటే కారణం కాదు ... నా జీవి తాంతమూ మీ దివ్యపాదాలచెంత చోటుచేసుకుందా మనే నా నిశ్చయం. నా ఆత్మ - నా సర్వస్వం, ప్రస్తుతం మీ దివ్యపాదాలికి దాసిన ..."

గోవర్ధన్ మీనమేషాలు లెక్కపెట్టడానికి, తర్క వితర్క విచికిత్సకి మరి తావులేదు. దాసోహానికి జెర్క్స్ తెలీవు . దానికి కండిషన్లు అసలే లేవు! ఆమెని ప్రేమ పరవశంగా లేవనెత్తి, ఆమె చుట్టూ తన యువక భుజాల్తో ప్రేమ పరిధిని గీసి,- బిగి కౌగిల్లో బంధించి. ఆమె చెవిలో ఇలా ఊదేడు షమీమ్, నా ముద్దుల షమీమ్! నీ లాంటి ఆరాధ్య దేవత ప్రేమని పొందే సంతోషంకన్న నాకింకేం కావాలి !: షమీమ్, జీవన పెను తుఫాన్ హ్యాగ్లీ నదిని-ధైర్యమనే హారాబిడ్జిమీంచి దాటగల ధైర్య స్థయిర్యా లిమ్మని భగవంతుని ప్రార్థిద్దాం ! ఏది అడ్డురాని. వింగి నేలా కల్సే చోటుకి పోదాం!"

